

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 23-10-2025 పేజీలు : 10

# నూతన జీపివోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం

భూభారతి చట్టంపై నూతన జిపిఓలకు పూర్తి అవగాహన ఉండాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలోనూతన జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ అవగాహన, విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి ( జీపివో ) ఉంటారని తెలిపారు.గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల భూ భారతి చట్టంలోనిముఖ్యమైనసెక్షన్లగురించిజీపివోలకువివరించారు.అదేవిధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతరమైనింగ్ కార్యకలాపాలపైనియంత్రణతోపాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా మరియు ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు ..

మిగతా 9లో...

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-అనుపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.

మిగతా 6లో...

# గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సమాజాభివృద్ధికి , నేరా నియంత్రణ కి యువత పోలీస్ తో భాగస్వామ్యం కావాలి

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 22: అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

మిగతా 6లో...

# అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం అదనపు ఎస్పీ చంద్రయ్య

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి

పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా బుధవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై,పోలీస్ శాఖ పనితీరు,వివిధ అంశాలపై విధ్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు కొన్ని కీలక సూచనలు చేశారు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయో సవివరంగా వివరించాడు పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు.నేరాలు జరగకుండా నివారించడంలో మరియు జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయి అని విపులంగా తెలిపారుమహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటైన షీ టీమ్ లు, భరోసా సెంటర్ ఏవిధంగా పని చేస్తాయని తెలిపారుపోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు,వాటి పనితీరు, ఏ సందర్భాలలో ఉపయోగపడతాయి అని విద్యార్థులకు చేతికిచ్చి వివరించారు బాంబ్ స్క్వాడ్ ఏవిధంగా బాంబులను నివృత్తి చేస్తుంది,పోలీస్ జగిలాల పని తీరు పై అవగాహన కల్పించారు విద్యార్థులకు ట్రాఫిక్ నియమలపై అవగాహన కల్పించడం జరిగిందని హెల్మెట్ ధరించాలని, మైనర్ డ్రైవింగ్,ర్యాష్ చేయవద్దని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచనలు చేశారు సైబర్ నేరాలగురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, అని ఆన్లైన్ లో అపరిచితులతో పరిచేయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు అర్బోర్ర్దు, బాంబ్ స్క్వాడ్ టీం, ఐటీ భరోసా సిబ్బంది,షిటీమ్,ఫింగర్ ప్రింట కమ్యూనికేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఆర్.ఐ యాదగిరి,ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, దిలీప్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో రాజ్ భవన్ ముట్టడికి తరలిరండి

## జిల్లా బిసి సంఘం అధ్యక్షులు బత్తుల మహేందర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )

రాజన్న సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపు తేదీ:23/10/2025 గురువారం రోజున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు రాజభవన్ ముట్టడి కార్యక్రమానికి బీసీలంతా తరలివచ్చి విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రిజర్వేషన్లు అమలయే దిశగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది కనుక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్,మొగిలి కరుణాకర్,పార్వతి మహేష్,నూనె మల్లేశం నక్క కొమురయ్య,వాసం మల్లేశం,శీలం శ్రీనివాస్,బండారి గవాస్కర్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు....



# తుర్కపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ముస్తాబాద్: అక్టోబర్ 22( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల కేంద్రంలో తుర్కపల్లి నామాపూర్ గోపాల్ పల్లి రామ్ రెడ్డి పల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం బుధవారం రోజున ప్రారంభించారు ప్రాథమిక వ్యవసాయ పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి,నర్సింలు, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,వేణు, ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూబి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ కి నూతన పంపు సెట్ ప్రారంభించిన బిజెపి నాయకులు

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో వేసినటువంటి బోర్ కి బుధవారం నూతనంగా పంప్ సెట్ ఫిట్టింగ్ చేసారు బోర్ పంపు కి బిజెపి నాయకులు గొల్లపెల్లి గ్రామ వాసులు కొబ్బరికాయలు కొట్టి బోర్ ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల కార్యదర్శులు దాసరి గణేష్, నంది నరేష్ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీశైలం %ఎఇజా% మండల ఉపాధ్యక్షులు శ్యాగ లక్ష్మన్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి,జిల్లా ఐటీ ఇన్చార్జి ప్రకాష్,మండల బీజేవైఎం అధ్యక్షులు జితేందర్ రెడ్డి,మారవేణి రంజిత్ కుమార్ మాలోత్ సాయి కిరణ్ నాయక్ దండు నవీన్ అజ్మీరా గణేష్, రమేష్ నాయక్ గొల్లపల్లి గ్రామస్తులు బూత్ అధ్యక్షులు పందిరిల్ల మధు, దాసరి పవన్, యోగేందర్, కుడుకల అరవింద్ అనిల్, పెన్జర్ల వెంకటేష్,మరియు రైతులు పాల్గొన్నారు

# ఆరోగ్య విజ్ఞాన చిత్ర ప్రదర్శన



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )

దీపావళి సందర్భంగా సృజన్ చిల్డ్రన్ ఆసుపత్రిలో బుధవారం ఆరోగ్య బొమ్మల కొలువు జరిపారు డాక్టర్ కందేపి రాణీప్రసాద్ సృజించిన ఆరోగ్య విజ్ఞాన చిత్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ పి.శోభారాణి ప్రారంభించారు. వైద్య పరీక్షల పొడుపు కథలు, జబ్బుల కవితలు, దేహ అంగాల కథలను చూసి "వాక్ ఇన్ గూగుల్" లాగా ఉన్నాయని, పేషంట్లకు బాగా ఉపయోగపడతాయని డాక్టర్ పి.శోభారాణీ అన్నారు. డా.కందేపి రాణీప్రసాద్ బాల సాహిత్యంలో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని సెంచరీ వైపు మళ్ళారు. పిల్లల కోసం టీచింగ్ ఎయిడ్స్ వంటి అనేక బొమ్మలు, సైన్స్ ఛార్టులు తయారుచేసి వరల్డ్ రికార్డులు అందుకున్నారు. వైద్య ఆరోగ్య రచనలపై దృష్టి పెట్టి, పరిశోధన సాగిస్తూ, కొత్త తరహా రచనలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రజలకు అవసరమైన వైద్య ఆరోగ్య విజ్ఞాన రచనలు ఎన్నో చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శిశు వైద్య నిపుణులు డా. కె.స్వాప్నిక్ సింధూర్, మాజీ ఐఎంఏ, ఐఏపి అధ్యక్షులు డా.కందేపి ప్రసాదరావు.హాస్పిటల్ మేనేజర్ కె.సృజన్ సింధూర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

## - డా.శరణ్య యాదవ్

**రామగిరి : 02:** రామగిరి మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో తేది : 26-10-2025 ఆదివారం మరియు 27-10-2025 సోమవారం రోజు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సహకారంతో ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సెంటినరీ కాలని మార్కెట్ రోడ్ లోని సింగరేణి సూపర్ బజార్ ఎదురుగా ఉన్న ప్రకృతి వైద్య మరియు ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ సాంప్రదాయ వైద్య నిపుణులు మరియు పెయిన్ మేనేజ్మెంట్,స్పెషలిస్ట్(థాయిలాండ్)డాక్టర్ శ్రీనివాస్ మరియు ప్రకృతి వైద్య ,ఆక్యుపంక్చర్ నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ వైద్య పరీక్షలు చేయడం జరుగుతుంది. ఇందులో ఉచిత వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయబడును ఈ శిబిరంలో కీళ్లవాతం, మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూసకు సంబంధించిన టువంటి నొప్పులు, మెడ నొప్పి, నడుం నొప్పి, భుజం నొప్పి మరియు సయాటిక మొదలగు దీర్ఘకాలిక నొప్పులతో బాధపడేవారు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్ర మంలో మొదటి రోజు 50మందికి, రెండవ రోజు 50మందికి వైద్య పరీక్షలు చేయడం జరుగుతుంది కాబట్టి ఇట్టి అవకాశం కేవలం మొదటి వంద మందికి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే వర్తించును.

## బాధిత బాలునికి ఆర్థిక సహాయం



**చొప్పదండి, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**
అమ్మా,నాన్న ,నానమ్మ ,తాతయ్య లను కోల్పోయి ఒంటరిగా మిగిలిన చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ కు తన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అండగా నిలిచారు. స్వాద్విన్ కుమార్ తో రాగంపేట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రు.10,000 బుధవారం అందజేశారు. ఈ మేరకు విద్యార్థి బ్యాంకు ఖాతాకు జమ చేసి ఖాతా బుక్కు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కే. సాయన్న, కనకయ్య ,శశికళ, మాజీ వార్డు సభ్యులు గసగంటి సోనియా కుమార్, దీకొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధుల నివారణకు టీకాలు



**.మానకొండూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)**
మానకొండూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో బుధవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్య అధికారులు డాక్టర్ అరవింద్ రెడ్డి, సుస్మిత రెడ్డి లు సుమారు 552 పశువులకు గాలికుంటు నివారణ కోసం టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. పాడి పశువులను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పాడి రైతులకు సూచించారు.

**పశు వైద్య సిబ్బందికి గ్రామస్తుల సన్మానం**
మండలంలో విశేష సేవలు అందిస్తున్న పశు వైద్యాధికారులు ,సిబ్బందికి గంగిపల్లి గ్రామస్తులు వాల అంజుత్ రావు, తాళ్లపెల్లి సంపత్ గౌడ్, చలిగంటి సంపత్, రవీందర్ రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది రఫుల్ల విజయలక్ష్మి, సంధ్యారాణి,మమత, వెంకటయ్య ,పోచయ్య కనుకయ్య ,కిరణ్ ,అనిత, మల్లయ్య , కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జిఎస్‌టి తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



**చొప్పదండి, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):**
మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు, పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్యసంస్థలను సందర్శించి జీఎస్టీ అమలు తీరు తెన్నులను పరిశీలించారు.ఈ సందర్భంగా దుకాణాలనిర్వాహకులు జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు దుకాణాలను సందర్శించడం పెరిగిందని , అమ్మకాలు మునుపటితో పోలిస్తే పెరిగాయని ధరలు తగ్గడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.ఒక్కో సిమెంట్ బస్తా పై 20 నుంచి 30 రూపాయలు తగ్గినట్టు చాకుంటకు చెందిన సిమెంట్ వినియోగదారుడు ఏముండ్ల మల్లేశం చెప్పారు.150 సీసీ స్కూటర్ కొనుగోలు పై జి ఏస్ టి తగ్గింపు తో పదివేల రూపాయలు తగ్గిందని నూతన స్కూటర్ కొనుగోలు చేస్తున్న అనుమాండ్ల చంద్రమౌళి తెలిపారు.నిత్యావసర సరకులపై నెలకు ఐదు వందల నుండి నుండి వేయి రూపాయలు ఆదా అవుతున్నాయని కిరాణా వినియోగదారుడు హరి ప్రసాద్ లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిఎస్టి తగ్గింపు తో లబ్ధి పొందుతున్న వినియోగదారులకు బిజెపి నాయకులు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. జీఎస్ టి లాభాలు ప్రజలకు అందిస్తున్నందుకు దుకాణాల నిర్వాహకులను సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. జి ఏస్ టి చట్టాలు కఠినంగా ఉన్నందున జి ఏస్ టి లాభాలు ప్రజలకు ఖచ్చితంగా అందించ వలసిన బాధ్యత వ్యాపారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి వాణిజ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్,తాడూరి రామకృష్ణ,గుండె వెంకటేష్ ,అర్థవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు మద్యం టెండర్‌లో వేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్సీ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజన్న



**ముస్తాబాద్: అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి )**
ఎక్సైజ్ శాఖలో తీరని అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజన్న విమర్శించారు గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనరాని మాటలు తిడుతూ పలుమార్లు విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు అదనంగా ఒక లక్ష ఎందుకు పెంచావని విమర్శించాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్సైజ్ శాఖలో ఎస్సీ ఎస్టీ లు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్థికంగా వ్యాపారం చేసుకోని ఎదగడానికి అవకాశం కల్పించినా ఘనత కేసీఆర్ ది అని అన్నారు ,మీరు అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు ఉన్న డీ.డీ. ని మూడు లక్షల రూపాయలు చేసినారు!మూడు లక్షల రూపాయలు అప్పుచేసి టెండర్ వేస్తే టెండర్ రాకపోతే వేసిన డబ్బులు తిరిగి రాకపోతే జీవితాలు రోడ్లమీద పడే అవకాశం ఉందని అదనంగా పెంచిన లక్ష రూపాయలు భారం పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టెండర్ షాపులు రాణి ఎస్సీ ఎస్టీలకు 3 లక్షల రూపాయలు తిరిగి ఇవ్వాలని ఎక్సైజ్ శాఖనీ డిమాండ్ చేశారు,

# సంగీత పోటీలలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 22( ప్రజాజ్యోతి)**
ఇటీవల డ్రీమర్స్ డ్రీమ్, లక్నో వారి.ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి సంగీత పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు పొందారని పాఠశాల డైరెక్టర్ హనుమంత రావు తెలిపారు. ఈ పోటీల వాయిద్య సంగీత విభాగంలో 7వ తరగతికి చెందిన కిట్ల.చరణ్ జాతీయస్థాయి 7వ స్థానం , 6వ తరగతికి చెందిన ఎ.వి.కె. కార్తీక్ జాతీయస్థాయి 24వ స్థానం మరియు గాత్ర సంగీత విభాగంలో 8వ తరగతికి చెందిన సోనాక్షి సురేష్ జాతీయస్థాయిలో 17 వ స్థానం పొంది బహుమతులు, సర్టిఫికెట్స్ అందుకున్నాడు. జాతీయస్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ , కిరణ్ కుమార్ లను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాఎం ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు భవానీ , రబీంద్ర పాత్రో, నిఖిత లు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించవద్దు

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి**

**రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం.**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**కోనరావుపేట:అక్టోబర్.22(ప్రజా జ్యోతి)**

దళారులకు ధాన్యం విక్రయించవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు ..కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వట్టిమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. కనగర్తి గ్రామంలో రైతుల సంఖ్య ఎక్కువని, వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**రూ. 20 లక్షల కోట్ల రుణ మాఫీ..**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 లక్షల కోట్ల రుణ మాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూలవాగు, పెంటివాగుపై బ్రిడ్జిలు నిర్మిస్తామని విప్ తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్లు తాళ్లపల్లి ప్రభాకర్,కోనరావుపేట ఫ్యాక్స్ చైర్మెన్ బండ నర్సయ్య వైస్ చైర్మన్ భూమి రెడ్డి డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ మండలాధ్యక్షులు ఫిరోజ్ పాషా ఫ్యాక్స్ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు “బుధవారం బోధన

**మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 22( ప్రజాజ్యోతి)**

విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**విద్యార్థులతో కలిసి భోజనం**

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.



## ముస్తాబాద్ మండలంలో వివిధ గ్రామాల్లో ప్రారంభించిన వడ్ల కొనుగోలు కేంద్రాలు







ముస్తాబాద్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల వివిధ గ్రామాల్లో బుధవారం వడ్ల కొనుగోల కేంద్రాలు ప్రారంభించారు మండలంలోని తుర్కపల్లి రామలక్షణపల్లి ఆవునూర్, నామాపూర్, గోపాల్ పల్లె రాంరెడ్డి పల్లె, చీకోడ్, మద్దికుంట,మోహినికుంట వెంకట్రావుపల్లి,మొర్రపూర్, తెర్లుమద్ది, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మరియు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి వడ్ల కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారుబిఈ సందర్భంగా మాట్లాడుతూబిపండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని అన్నారు.వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని మద్దతు ధర చెల్లిస్తుందని ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం



**వేములవాడ, అక్టోబర్ 22 :**

జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయిని బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆ కమెటర్నిటీ సెలవుల్లో వెళ్లిన న్యాయమూర్తి తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ పూల మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బెంచ్ కు బార్ కు మధ్య సత్సబంధాలు బలంగా ఉండాలని, న్యాయవాదులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గుజ్జే మనోహర్, సీనియర్ ఈసీ మెంబర్ కనిక రారపు శ్రీనివాస్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, జూనియర్ ఈసీ మెంబర్లు యమ తిరుపతి, బూర సరిత ఉన్నారు.

# లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

**పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వాణిశ్రీ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 22:** గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని వాణిశ్రీ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంలో పాల్గొని డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయని. వీటిలో ప్రతి నెల 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నదని అన్నారు. ఈ రోజు రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి, డిస్ట్రిక్ట్ అప్రేపియేట్ కమిటీ కి అనుమతించడం కొరకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రామగుండం దరఖాస్తు కూడా ఉన్నది అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు, రాజ గోపాల్ కోరారు. జిల్లా సమైక్య గ్రూపు సమావేశం లలో లింగ వివక్షత పై అవగాహన కల్పిస్తామని జిల్లా సమైక్య సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ అన్నారు. ఈ సమావేశంలో డా.రవీందర్, పిల్లల వైద్య నిపుణులు,పి.రాకేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి అద్యక్షులు, స్నేహ శ్రీపతి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, జగన్ డి. పి.ఆర్.ఓ., ఎస్.వెంకటేశ్వర్లు , జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గోన్నారు.



# రాజన్న సేవలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి

**వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామినిబుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణిఅపర్ణ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంకళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. వారికి ఆలయఈవో ఎల్ రమాదేవి స్వామి అమ్మవార్ల వస్త్రాలు, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



# మహా లింగాభిషేకం లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు





**ముస్తాబాద్:22( ప్రజాజ్యోతి)** :ముస్తాబాద్ పట్టణంలో కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా చంద విజయ్ కుమార్ సుజాత వారి ఇంటిలో బుధవారం ఆర్యవైశ్య మహిళలందరూ కలిసి మహా లింగాభిషేకం, కార్తీక దామోదర నెయ్యి దీపోత్సవం,లలిత సహస్ర్త పారాయణం నిర్వహించారు. అనంతరం కార్తిక భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందా విజయ్ కుమార్ సుజాత. శివాని శ్రావణి వరలక్ష్మి. నీరజ. రేఖ మహేశ్వరి. రజిని. శిరీష శైలజ. చిట్టి ..చింతోజి రాజారా%శీ% కోటగిరి సతీష్. ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు కూర సంతోష్ చందా శ్రావణ్ కుమార్. శ్రీకాంత్ ప్రవీణ్. శేఖర్ చంద్రం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-అనుపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పాలిన్కవర్లు, గోనె సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొంటామని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**రామడుగు,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన పాకాల ప్రశాంత్ రెండు రోజుల క్రితం చనిపోయాడు. అలాగే గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన ఎలగందుల ప్రకాష్ దుబాయిలో మరణించాడు. ఇరువురి కుటుంబాలను చొప్పదండి నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బుధవారం పరామర్శించారు. అలాగే పేద కుటుంబానికి చెందిన ప్రకాష్ పిల్లలు పాఠశాలలో చదువుతున్నారని తెలుసుకొని పాఠశాల యాజమాన్యానికి ఫీజు మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడూరి మల్లేశం,ఎడవల్లి పాపిరెడ్డి, వేల్పుల హరికృష్ణ, దాసరి అరుణ్ కుమార్,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండలం కనగర్తి, చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వట్టిమల్ల గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీనికిముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, అడిషనల్ కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూదేశానికి పట్టెడు అన్నం పెట్టేది రైతన్న అని, అలాంటి అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏ రకం ధాన్యాంకు 2389, బి రకం ధాన్యంకు 2369 మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికి నిర్విరామంగా కొనసాగుతున్నాయని అన్నారు. రైతులకు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేస్తే మళ్ళీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక కాలంలో రుణమాఫీ చేసారు



అన్నారు. సన్నం వడ్లకు 500 బోనస్ ప్రకటించడం జరిగిందని, 25 లక్షల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసామన్నారు. గత ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇచ్చి ఉంటే రుణమాఫీలో రైతులకు ఇంకా కొంచెం మేలు జరిగేదని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నాం అని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదన్నారు. వేములవాడ రాజన్న ఆలయన్ని అభివృద్ధి చేస్తున్నామని, గత ప్రభుత్వంలో వివిధ హోదా లో ఉన్న వారి ఊర్లకు సైతం రోడ్డు కాంగ్రెస్ పార్టీ వేసిందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.

# గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సమాజాభివృద్ధికి , నేరా నియంత్రణ కి యువత పోలీస్ తో భాగస్వామ్యం కావాలి**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 22:** అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ గార్లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు ఏ విధంగా పనిచేస్తుంది ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖ లో పనిచేయడానికి ఇష్టం తో ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక



నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యత గా వ్యవహరిస్తూ ముందుకు వచ్చి పోలీస్ కి సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి అంతర్గం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# 108 వాహనాలు ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ వాహనాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్ తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిలిపి ఉంచిన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు అంబులెన్స్ లోని ఆక్సిజన్ నిల్వలను, వెంటిలేటర్, మానిటర్,అంబు బ్యాగ్,సక్షన్ ఆపరేటర్, పల్స్ ఆక్సీమీటర్, గ్లూకోమీటర్,ఇంక్ బేటర్, పనితీరును పరిశీలించారు, అత్యవసర సమయంలో క్షతగాత్రునికి అందించే మందుల ఎక్స్పైరీ తేదీలను పరిశీలించారు, అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే అతి తొందరగా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 24 గంటలపాటు సిద్ధంగా ఉండాలని కోరారు, గోల్డెన్ అవర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చిరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడవాలని, వాహనంలో ఏమైనా సాంకేతిక సమస్యలు, మరమ్మత్తులు వచ్చినప్పుడు జిల్లా మేనేజర్ కు సమాచారం అందించి మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు కార్యక్రమంలో 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్, బుర్ర స్వాతి, నునావత్ మదన్, బత్తుల రాజు, మొగిలి సుధాకర్, పాలబోయిన గణేష్, మినుప స్వామి, పోచంపల్లి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**




**మంథని, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** ఆదివాసీల పై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, వారి హక్కుల కోసం పోరాటాలు చేసిన వీరుడు, స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీం అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని లోని క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో కొమురభీం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్ర పటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన యోధుడు కొమురం భీం అని అన్నారు. తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమురం భీం అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని, ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను తోసిపుచ్చాడని అన్నారు. ఇతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి కొమురం భీం వీరమరణం పొందాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఅర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, నాయకులు జనగామ నరసింహా రావు, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, ఎరుకల మధు, అక్కపాక సది, కొండ మహేందర్, నాగరాజు, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, పర్శవేని మోహన్, వరుణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రామ్ ఆఫీసర్స్

**ముస్తాబాద్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలం పిఎస్ సి లో గల 108 అంబులెన్స్ ను బుధవారం రోజున ప్రోగ్రామ్ ఆఫీసర్ జనార్ధన్ ఈఎంఈ అరుణ్ లు ఆకస్మిక తనిఖీ చేసి అంబులెన్స్ లో గల పరికరాల అన్నిటిని చెక్ చేశారు అనంతరం మాట్లాడుతూ ఏ సమయంలోనైనా 108కి ఫోన్ రాగానే తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాస్తులను ప్రధమ చికిత్స అందిస్తూ దగ్గరలోని హాస్పిటల్ కి తరలించాలని పైలెట్ కిషన్, ఈఎంటి ప్రశాంత్ లకి తెలిపారు.



## బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ తనిఖీ





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 22:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్బిఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంక్ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ రమేష్ కూడా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ సూచించారు.

## నేడు పోలీస్ స్టేషన్ లో మెగా రక్తదాన శిబిరం

**మంథని,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**
పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మంథని పోలీస్ స్టేషన్ లో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లుమంథని సీఐ రాజుగౌడ్, ఎస్సై రమేష్ లు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ మంథని ఆధ్వర్యంలో ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిలుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ లు హాజరు అవుతారన్నారు.

## ప్రభుత్వ విప్ కృషితో ఎల్వోసిల మంజూరు








**వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో ఒకే రోజు 4 లక్షల 25 వేల మూడు ఎల్వోసీలు మంజూరు అయ్యాయి .వేములవాడ యోజక వర్గానికి చెందిన అయోధ్య పర్శారములు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేశారు. తక్షణమే స్పందించిన ఆది శ్రీనివాస్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి, ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వెల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు అయ్యేలా కృషి చేశారు. లింగంపల్లి గ్రామానికి చెందిన చిర్ర వేణుకు 1 లక్ష, దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల లింగ రెడ్డి 75 వెలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగా, ఎల్ఓసి మంజూరు చేపించడంపై బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-కేడీసిసి బ్యాంకు డీజీఎం బ్రహ్మానంద రావు**

**మంథని, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**
సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగ%శీ% చేసుకోవాలని కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు కోరారు. కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు,ఏజీఎంలు ఇంతియాజ్ అలీ, లోకే రాజశేఖర్,మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది మంథని పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కేడీసిసి డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పిస్తూ డిపాజిట్ లు సేకరించారు. ఈ సందర్భంగా కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు మాట్లాడుతూ సహకార బ్యాంకు చేసే డిపాజిట్ల పై ఖాతా దారులకు పూర్తి భద్రత ఉంటుందని తెలిపారు. ఇతర బ్యాంకు లకంటే ఎక్కువగా సహకార బ్యాంకు లో డిపాజిట్స్ పై అధిక వడ్డీ రేటు పొందవచ్చని తెలిపారు. 333రోజులకు గాను సాధారణ పౌరులకు వడ్డీ రేటు 8శాతం, సీనియర్ , మహిళలకు అత్యధికంగా 8.50శాతం వడ్డీ రేటు ఉందని, దీనిని ప్రజలు, ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. అంతే గాకుండా బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, గోల్డ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, విదేశీ విద్యా ఋణాలు, మార్టిగేజ్ ఋణాలు, ఎస్ హెచ్ జి, జెఎల్ జి ఋణాలు, అలాగే ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్ కు, పిఎంఇజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఋణాలు సేరి కల్చర్, ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ఋణాలు అందిస్తున్నామని



పేర్కొన్నారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా పథకాలను ఖాతాదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిఈ లు సందేబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్ లు పాల్గొన్నారు.

## అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం

**-వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం**

**-పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్**



**వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.రూరల్ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూవిద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ మజీద్, బాపు రెడ్డి హెడ్ కానిస్టేబుల్, రిసెప్షన్ కానిస్టేబుల్ శంకర్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియా తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభమైన కార్తీక మాస నిత్య భజన

**మంథని అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**
మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకొని నెల రోజులపాటు భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభమైన భజన కార్యక్రమాలు నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. కార్తీక మాసంలో నెల రోజులు రాత్రి 7.30 గంటల నుండి 9 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ



నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్, భజన నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీరంభట్ల నరహరి, నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, కొంజర్ల విష్ణుదాస్, ఆలయ అర్చకులు దాహగం రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భజన పరులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# డాడిస్ రోడ్ స్టిక్కర్ ఆవిష్కరించిన బీర్ పూర్ మండల ఎస్సై. రాజు

## ప్రమాదాలలో అత్యవసర సమయాలలో వాహన దారులకు రక్షణ కవచం

**బీర్ పూర్, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా లో నూతనంగా ప్రారంభించిన డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ ను బీర్ పూర్ మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై. రాజు చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించారు.డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లు డాడిస్ రోదు వెహికల్ సేఫ్టీ క్యూఆర్ డెక్కల్ స్టిక్కర్ గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి ప్రమాదలు జరిగిన అత్యవసర సమయంలో వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు.వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోనీ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వెహికల్ పై అంటించుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుప్రక్కల వారు మన బంధువులకు సమాచారం తెలియజేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు.వివరాలు




తెలుసుకున్న మండల ఎస్సై. రాజు మాట్లాడుతూ డాడిస్ రోడ్ యాప్ ఒక అద్భుతమని ఆవిష్కరణ అని గోల్డెన్ అవర్స్ లో అత్యవసర సమయాలలో వాహన దారులకు రక్షణ కవచంల ఉపయోగపడి ప్రాణాలు కాపాడుకోవడానికి సహాయకరిగా ఉంటుందని, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా యప్ ఉపయోగపడుతుందని, డాక్యుమెంటేషన్ స్టోరేజ్, బ్లడ్ బ్యాంకు సేవలు చాలా అద్భుతం అని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి మరియు జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లకు అభినందనలు తెలిపారు.అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ ను డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ ను మండలం లో అన్ని రకాల వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్, పాసుల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో సామూహిక కార్తీక దీపోత్సవం ప్రారంభం





**వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవా సమితి



సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు.కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

# ఉమ్మడి మండల బి టి రోడ్లకు నిధులు మంజూరు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య.

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల బీటీ రోడ్లకు నిధులు మంజూరు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆరు గ్రామాలకు హమ్ ఫేస్ వన్ కింద బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బుధవారం తెలిపారు .ఈ సందర్భంగా . బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్యమాట్లాడుతూఎల్లారెడ్డిపేటమండలంలోనిఆరుగ్రామాలకు 22 కోట్లు వీర్నపల్లి మండలంలోని ఆరు గ్రామాలకు 22 కోట్లు. గంభీరావుపేట మండలంలోని ఆరు గ్రామాలకు 24 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు నిధులను మంజూరు చేసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



ఎల్లారెడ్డిపేట మండలంలోని కిషన్ దాస్ పేట నుండి కోరుట్ల పేట బీటీ రోడ్డు వరకు నారాయణపూర్ నుండి రాగట్లపల్లి వరకు నారాయణపూర్ నుండి వయా కొండాపూర్ రోడ్డు వరకు పధిర రాయపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణం. గుండారం నుండి తిమ్మాపూర్ వరకు పోతిరెడ్డిపల్లి నుంచి ధర్మారం వరకు బీటీ రోడ్ల మరమ్మత్తులకు ఈ నిధులను మంజూరుచేయడం జరిగిందన్నారు .ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ చెన్ని బాబు చెరుకు ఎల్లయ్య వెంకటేష్ మూర్తి, గంట బుచ్చయ్య గౌడ్ , మిండే శ్రీనివాస్, రామ్ సింగ్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ , రాజు నాయక్ గొల్లపల్లి మల్లేశం ఇలియాస్ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**కోనరావుపేట: అక్టోబర్.22(ప్రజా జ్యోతి):**పోలీస్ అమరవీరుల సంస్కర దినోత్సవాల్లో భాగంగా కోనరావుపేట పోలీస్ స్టేషన్లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి స్టేషన్ పనితీరు, సాంకేతిక వినియోగం, స్టేషన్ పరిసరాలు, 100 డయల్, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు, ఎఫ్ఐఆర్ నమోదు వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు వెళ్తూ అనంత లోకాలకు

**కోనరావుపేట: అక్టోబర్.22(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల మరియమ్మ ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో బంధువులు చనిపోగా అంత్యక్రియలకు వెళ్తూ అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా మరియమ్మ మృతిచెందింది.



# అయ్యప్ప ఆలయ విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వశ్రీరాంపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయం పూర్తయింది బుధవారం రోజున విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల ఒకటి రెండు మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.



# రాచర్ల తిమ్మాపూర్ శివాలయంలో ఆకాశదీపు వెలుగులు

## కార్తీకమాస ఆరంభ సందర్భంగా

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలోని పురాతన శివాలయంలో కార్తీకమాస ప్రారంభం సందర్భంగా సాయంత్రం సూర్యాస్తమయం అనంతరము ఆకాశదీపమును ఆలయ పూజారి శ్రీ బుగ్గ శ్రీనివాస్ శర్మ ఏర్పాటు చేశారు ఆకాశదీపం వెలిగించడంతో ఆలయం ఆధ్యాత్మిక కాంతి తో నిండిపోగా ఆ కాంతి ఆకాశాన్ని అలంకరించినట్టు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు తులసి చెట్టు వద్ద దీపారాధన హరినామ స్మరణ శివాలయ సందర్శనాలతో భక్తులు కార్తీక మాసాన్ని ఘనంగా ఆచరిస్తున్నారు మహిళలు యువకులు వృద్ధులు సమానంగా పాల్గొంటారు భక్తి వాతావరణం మరింత సృష్టించేస్తుంది దీపం వెలిగించడం పాప పరిహారానికి మోక్ష ప్రాప్తి సంతాన సౌఖ్యము ఆరోగ్య వృత్తికి దొరక పడుతుంది దీపం కేవలం వెలుగే కాదు ఆధ్యాత్మిక జ్ఞానానికి ప్రత్యేక అని ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ అన్నారు అలాగే ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద ప్రతి సాయంత్రం దీపం వెలిగించడం ద్వారా మన జీవితంలోని సానుకూలత భక్తి శాంతి పెరుగుతాయని తెలిపారు. ఆకాశంలో ఉన్న మెరిసే నక్షత్రాల ఆకాశదీపాలు గ్రామానికి ప్రకాశం భజేస్తుందని అన్నారు. ఓం నమశ్శివాయ ,కేశవాయ నమః నినాలతో వాతావరణంతో భక్తి తరంగాలతో దేవాలయం నిండిపోయింది. ఈ కార్యక్రమంలో భక్తులు కల్వకుంట్ల హనుమంతరావు జిల్లాల బక్కవ్వ కొండలక్ష్మి బుర్ర విజయ, బుర్ర ధీరజ్ ,బుర్ర దీక్షిత్ భక్తులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పట్టణ బాట

### -విద్యుత్ ప్రమాదలపై అవగాహన కార్యక్రమం




**జగిత్యాల టౌన్,అక్టోబర్ 22,ప్రజాజ్యోతి:** జగిత్యాల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల భాగంగా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన విద్యుత్ పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు.జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పట్టణ బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక తైసిల్ చౌరస్తా వద్ద విద్యుత్ వినియోదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇనుప వైర్లు పై బట్టలు గాని ఇతరత్రా ఆరబెట్టుకోకూడదని అలా చేయడంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకాను ప్లాస్టిక్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేసుకొని బట్టలు గాని ఆరబెట్టుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు గానీ ఇతరత్రా ప్రమాదంలో జరిగిన వెంటనే విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ అధికారులు ఇరవై నాలుగు గంటలు మూడువందల అరవై రోజులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఈ జవహర్ లాల్, నాయక్ రాంజీ, ఏఈ సతీష్, అనూష, ప్రకాష్. ఉదయ్, శ్రీనివాస్, ప్రసాద్. మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్. రాజు, మాజీ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ యండి. సెమియోద్దీన్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

### పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

### ఉత్సాహంగా పాల్గొన్న కాకతీయ విద్యార్థులు






**జమ్మికుంట, అక్టోబర్22 (ప్రజాజ్యోతి ):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణంలోని శ్రీ కాకతీయ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులకు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్‌లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీటీమ్స్, సైబర్ మోసాలకు అవగాహన కల్పించారు..మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటి వల్ల కలిగే నష్టం గురించి వివరించారు..పోలీసు శాఖలో వివిధ సందర్భాల్లో ఉపయోగించే తుపాకులు, ఆయుధాలు, సాంకేతిక తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నేరస్తులను పట్టుకోవడం, మందుపాతరలను గుర్తించడంలో పోలీసు జాగిలాలు ఎలాంటి పాత్ర పోషిస్తాయో విద్యార్థులకు వివరించారు. పోలీసు శాఖ విధులు, సమాజ రక్షణలో పోలీసు పాత్రపై అవగాహన కల్పించారు. పోలీసులు వివరించిన అంశాలన్నింటినీ విద్యార్థులు నోట్ చేసుకొని సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో సైబర్ క్రైమ్ లపై, మాదక ద్రవ్యాల పై, ఆన్ లైన్ బెట్టింగ్ అప్ లపై అవగాహన కలిగిందని ఓపెన్ హౌస్ పెట్టి వివరించిన పోలీస్ శాఖకు, ఈ కార్యక్రమానికి అవకాశం కప్పించిన కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు కి, ఉపాధ్యాయులు కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్






**జగిత్యాల టౌన్, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణ 35 వ వార్డులో 45 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. అంతక ముందు శంకర్ మఠం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన నాయకులు అడువాల లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ జయశ్రీ బొలుసాని శ్రీనివాస్ టివి సత్యం సిరిసిల్ల శ్రీనివాస్ టివి సూర్యం,డిఈ లు వరుణ్ ఎఈ అనిల్ టీపీఎస్ శ్రీకర్ మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీపివోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం

### భూభారతి చట్టంపై నూతన జిపిఓలకు పూర్తి అవగాహన ఉండాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




**జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలోనూతన జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ అవగాహన, విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి ( జీపివో ) ఉంటారని తెలిపారు.గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల భూ భారతి చట్టంలోనిముఖ్యమైనసెక్షన్లగురించిజీపివోలకువివరించారు.అదే విధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక,ఇతరమైనింగ్‌కార్యకలాపాలపైనియంత్రణతోపాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా మరియు ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా ఉండాలని,సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారుశిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణజరగకుండా నెలలో కనీసం రెండుసార్లుసందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు.జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ రేవన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలనినూతనజీపివోలకుసూచించారు.గ్రామాల్లోనిప్రభుత్వభూములనుపరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు. అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజగౌడ్‌మాట్లాడుతుగ్రామంలోనిభూసమస్యలపైక్షేత్రస్థాయిలోపర్యవేక్షించాలి.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోలదే అని పేర్కొన్నారు.భూ భారతి చట్టం, సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు,ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు, జీపివోలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి ,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా చలిగల్ మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ బి.యస్ లత తో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక సామర్థ్యం గల గోదాం జగిత్యాల లో నిర్మించామన్నారు, వడ్ల కొనుగోలు విషయంలో ఎఫ్సీఐ ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని కేంద్రం, రాష్ట్రానికి మద్దతు ఇవ్వాలని అన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,రైతులకు మద్దతు ధర కల్పించే విధంగా ప్రభుత్వంచర్యలు చేపట్టింది అని,రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని అన్నారు.మార్కెట్ యార్డ్ లో ధాన్యం తడవకుండా సెంటర్ నిర్వాహకులు,రైతులు జాగ్రత్తలు చేపట్టాలని,ఏ గ్రేడ్ వడ్లకు 2389/- మద్దతు ధర ఉందని, సన్నాలకు500బోనస్‌అదనంగాచెల్లిస్తుందన్నారు.ఈకార్యక్రమంల ోజగిత్యాల, కల్లెడ ప్యాక్స్ అధ్యక్షులు పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, ఎ.సందీప్ రావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కోలుగురి



దామోదర్ రావు ,నక్కల రాధ రవీందర్ రెడ్డి ఎడిఎం ప్రకాష్, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లయస్ జితేంద్ర ప్రసాద్ , జితేందర్ రెడ్డి ,మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రావు , ఎడిఏ తిరుపతి నాయక్ , ఎమ్మార్వో వరందన్ సంఘ కార్యదర్శి గాజెంగి వేణు మాజీ సర్పంచ్ లు సంఘం పాలకవర్గ సభ్యులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, నాయకులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడమే లక్ష్యం

**- ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్**





**వేములవాడ, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):**
ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడమే లక్ష్యం అనిఇన్స్పెక్టర్ వీర ప్రసాద్అన్నారు. బుధవారం ఆర్ఎస్ఐ రాజు, సిబ్బందితో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు శాఖ యొక్క పనితీరు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీసుల విధులు, వారి బాధ్యతలపై అవగాహన పొందారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, వాటిని పాటించే అవసరాన్ని వివరించే ప్రదర్శనలు, చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో చిన్ననాటి నుండి పౌర బాధ్యతా భావం, భద్రతపైన అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను అడిగి, అధికారుల నుంచి సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసుల, ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్ తరాలకి బాధ్యత గల పౌరులుగా మారేందుకు ఇవి బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో కార్తీక మహోత్సవములు ఘనంగా ప్రారంభం

**-దూప దీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు**

**-ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి**

**ఎల్కతుర్తి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా కార్తీక మహోత్సవపూజాకార్యక్రమాలుభక్తిశ్రద్ధలతోనిర్వహించబడ్డాయి. ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి సామూహిక పంచామృతారుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు వేదోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు, గ్రామస్థులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించగా, కార్తీకమాసం మొత్తం ప్రతిరోజూ సాయంత్రం ధ్వజస్తంభంపై ఆకాశ దీపాన్ని వెలిగించనున్నట్టు ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, కార్తీకమాసంలో కార్తీక పురాణాన్ని పారాయణం చేయడం ద్వారా స్వామివారి అనుగ్రహంతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు లభిస్తాయి. భక్తులందరూ ఈ పుణ్యకాలంలో పాల్గొని స్వామి



అనుగ్రహానికి పాత్రులు కావాలి, అని అన్నారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనబుషి, సభ్యులు పాల్నేనీ రామారావు, అంబాల సుదర్శన్, నార్లగిరి నవీన్, సారయ్య, విజయశ్రీ, వీణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల కళావైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప

**- ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్**

**- పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా**

**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు,పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేశారు. ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్ పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలికారు. అనంతరం ములుగు జిల్లా వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు. ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీరామ లింగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు. ఈసందర్భంగా చైర్మన్లుఇరువురు మాట్లాడుతూ.. చారిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు. ఈ అద్భుతకట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని తెలిపారు. రాతిపైచెక్కిన ఇక్కడిశిల్పాల్లో జీవకళ ఉట్టి పడుతోందని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు,జీవన విధానం,సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళా కృతుల సౌందర్యానికిమంత్రముగ్ధులుకావాల్సిందేననికితాబిచ్చారు. రాతిస్త ంభాలకు సన్నని ధారం,వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు. ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామశింగేశ్వరుడి(శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని తెలిపారు. రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డిఈలు సదానందం,భాస్కర్, ఎస్ కళ్యాణ్ శేఖర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

బంధువుల అంతక్రియలకు వెళ్తూ అనంత లోకానికి సుద్దాల , అల్మాస్పూర్ లో తీవ్ర విషాదం..



...ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో బంధువులు చనిపోగా విషయం తెలుసుకుని కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల మరియమ్మ కోనరావుపేట మీదుగా ఎల్లారెడ్డిపేట అక్క పల్లి బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడి తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే మరియమ్మను ఆసుపత్రి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినది సుద్దాల అల్మాస్పూర్ గ్రామాలలో తీవ్ర విషాదం కలిగించిన.

# నేటితో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 22:**
రిటైల్ మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరణ నేడు గురువారం



సాయంత్రం 5గంటలతో ముగస్తుందని పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27న ఉదయం 11గంటలకు పెద్దపల్లి బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్‌లో రిటైల్ మద్యం దుకాణాలకు సంబంధించిన డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కార్యకర్తలకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుంది

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**

**దామెర, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**
కార్యకర్తలకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు వీసం రమణారెడ్డి తండ్రి వీసం రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు అండగా బిజెపి పార్టీ నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు సూర చందర్, గండు ముఖేష్, గండు పరుశురాం, గోగుల సమీ రెడ్డి, కార్తీక్, మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యువతకే బంగారు భవిష్యత్తు

**టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ పార్టీ యువతకే పెద్దపీట వేస్తుందని పార్టీ కోసం పనిచేసే యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు గడ్డం విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని అది గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంబి మోగిస్తుందని యువత అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేతలకు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భరోసానిచ్చారు.